01ATP08F_01ATP08F.qxd 08-10-2023 PM 11:26 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 09 అక్టోబర్ 2023 పేజీలు : 04

గాడిద కి వినతిపత్రం అందజేసిన టీడీపీ సీనియర్ నేత పిజెఆర్

గాడిదకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిజెఆర్

- చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై 13వ రోజు కొనసాగిన రిలే దీక్షలు

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీవానందరెడ్డి అనంతపురం తపోవనం ఆయన కార్యాలయంలో నిర్వహించిన రిలే దీక్షలు ఆదివారం 13వ రోజుకు చేరుకుంది. నారా చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలి, సైకో పోవాలి, సైకిల్ రావాలి, జగన్ బుద్ధి కన్నా గాడిద బుద్ధి మేలు అని నినాదాలు చేసి వాసు దేవునికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పెరుమాళ్ల జీవానంద రెడ్డి మాట్లాడుతూ.. నారా తెదేపా అధినేత చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని బాబుకి తోడుగా బాబుతో మేము అని రిలే దీక్షలు చేస్తున్నామన్నారు. మాటలు రాని మూగ జీవి, కష్ట జీవి, గాడిద బట్టలు మోసుకెళ్లి దుస్తులు శుభ్రం చేయగానే తిరిగి గమ్యానికి చేరవేస్తుంది. గాడిదకు ఉన్న బుద్ధి సీఎం జగన్‌కి లేదన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు జగన్ చేతిలో పెడితే రాష్ట్ర భవి ష్యత్తును 30 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారన్నారు. మద్యపానం నిషేదం చేసి ఓటు అడుగుతానన్న జగన్‌రెడ్డిమద్యం పానం నిషేదం చేసే దమ్ము నీకుందా అని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియా జభూదందాలు, మహిళలపై అత్యాచారాలు ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కువయ్యాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని రైతన్నలకు గిట్టుబాటు ధర అందించలేదన్నారు. ప్రత్యేక హోదా తెస్తారనని ఇంత వరకు ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. సిపిఎస్ రద్దు జాబ్ క్యాలెండర్ అని ఉద్యోగులను, నిరుద్యోగులను నట్టేట ముంచారన్నారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానికి ఒప్పుకుని మూడు రాజధానులు అని రాజధాని అభివృద్ధి చేయక మూడు రాజధానులు నిర్మించక కాలయాపన జగన్‌రెడ్డి చేశారన్నారు. వైసీపీ వైఫల్యాలను ఎండకడుతున్న ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసు పెట్టడంలోనే జగన్ పాలనంత కొనసాగిందన్నారు. ఇప్పుడు గేరు మార్చండి స్పీడు పెంచండి అంటున్నారు. ఈ మూడు నెలల్లో ఏమి స్పీడ్‌పెంచుతారు ఇంకా ఇసుక లిక్కర్ మాఫియాలో సంపాదించాలనే ఈబ్ పెంచాలని చెబుతున్న జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. చంద్రబా బునా యుడు అయ్యే వరకు మా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సంజీవరాయుడు, తెదేపా నాయకులు మారుతి ప్రసాద్‌రెడ్డి, కోయిలదిన్నె రామలింగారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, నారాయణ నాయుడు, సెంచు రమేష్ యాదవ్, అశోక్, హరినాథ్‌రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గుక్కెడు నీటి కోసం ... ఎనిమిది రోజుల నుంచి ఎదురు చూపు

- త్రాగునీటి సమస్య తీర్చక పోతే నీటి సత్యాగ్రహం చేపడుతాం - టీడీపీ సీనియర్ నేత పిజెఆర్

వివిధ ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకుంటున్న ప్రజలు

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

గుక్కెడు నీరు కోసం ఎదురు చూ స్తున్న ప్రజల సమస్యలు అధి కారులకు ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డికి కనపడలేదా అని గుంతకల్ నియోజకవర్గం తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొ న్నారు. పెరుమాళ్ల జీవానం దరెడ్డి మాట్లాడు తూ.. వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సత్యసాయి ప్రాజెక్టు పూర్తి చేస్తేకనీసం వాటి నిర్వహణ కూడా నోచుకోలేని అసమర్థత ప్రభుత్వం జగన్‌ది అన్నారు. పామిడి పెన్నానది నుంచి గుత్తి కర్నూలు జిల్లా వరకు సత్యసాయి ప్రాజెక్టు ద్వారా ప్రజలకు నీరు సరఫరా అందుతుందన్నారు.

ప్రస్తుతం మోటార్లు రిపేరు ఉండడంతో పామిడి మండలం చుట్టు పక్కల గ్రామాలు గుత్తి పట్టణం చుట్టుపక్కల గ్రామాలు నీటి ఎద్దడి ఏర్పడి 8 రోజుల నుంచి గుక్కె డు నీటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. మర మ్మత్తులు చేపించడానికి నిధులు లేవని అధికారులు చేతులు ఎత్తేయడం సిగ్గు చేటు అన్నారు. పెన్నా నదిలోని ఇసుకను అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించడానికి చూపిన శ్రద్ధ పెన్నా నదిలో మోటార్లురిపేరు చేపించడంలో ఎందుకు చూపించలేదన్నారు. ఇసుక మాఫజయాలో ముడుపులు అందుతాయి కాబట్టి అక్రమంగా ఇసుక తోలు తారు. ప్రజలకు కష్టాలు వస్తే మాత్రం వారి కష్టాలు అధికారులకు ప్రజా ప్రతినిధులకు కనపడవన్నారు. మా అధినేత నారా చంద్రబాబు నాయు డు ఇలా నీటి సమస్య ఉండకూడదు అని 173 కోట్ల రూపాయల మిడ్ పెన్నా ర్‌ప్రాజె క్టును గుర్తి పట్టణంలో ఏర్పాటు చేస్తే, ఆ ప్రాజెక్టు నిధులన్నీ పక్కకు మళ్లించడం వల్ల ఆ నీటి ప్రాజె క్టు ఇంత వరకు పూర్తి కానందున ఈ రోజు నీటి సమస్య ఎక్కువైందన్నారు. గుత్తిలో నీటి ప్రాజెక్టు పూర్తి అయ్యుంటే ఈ రోజు నీటి సమస్య ఉండేది కాదన్నారు. కేవ లం బాబుకి పేరు వస్తుందనే ఉద్దేశ్యంతోనే నీటిప్రాజెక్టు పూర్తి చేయలే దన్నా రు. నీటి ప్రాజెక్టు నిధులు మళ్లిస్తుంటే అధికారులు, ప్రజా ప్రతి నిధులు ఏమి చేస్తున్నారన్నారు. నిధుల మళ్లింపులో వెంకట రామిరెడ్డి వాటా ఎంత అన్నారు. ఎలక్షన్లలో నాకు కొడుకులు లేరు ప్రజలే నా కొడుకులు వారే నా కుటుంబం అని చెప్పిన ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి ఈ రోజు ఆ కుటుంబ సభ్య లకు తాగునీటి సమస్య వస్తే ఎందుకు పట్టించుకోలేదన్నారు. సత్యసా యి ప్రా జెక్టులో పని చేస్తున్న వారికి వేతనాలు చెల్లించలేదని నెల రోజుల పాటు నీటి సరఫరా ఆపేయడంతో నిర్వహణ నిధులు వేతనాల కుమల్లించడం వల్ల నీటి సమస్య ఏర్పడిందన్నారు. తొందరలో నీటి సమస్య తీర్చాలి లేని పక్షంలో నీటి సత్యగ్రహం చేపడుతామని హెచ్చరించారు.

సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల వర్గీయులు

-చంద్రబాబుపై కేసు ఎత్తివేయాలని రాష్ట్రపతికి ఫిర్యాదు

సంతకాల సేకరణ చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

ధర్మవరం మాజీ శాసనసభ్యులు, బిజెపి నేత, జీ సూర్యనారాయణ మద్దతుదారులు శ్రీ సత్యసాయిజిల్లా ధర్మవరం నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని భారత రాష్ట్రపతి సామాన్య ప్రజలు లేఖలు రాసే విధంగా, సంతకాల సేకరణ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. పోస్టు కార్డుల ద్వారా కూడా ప్రజల మద్దతు కోరుతూ కేసులు నెత్తివేయాలని రాసే విధంగా సామాన్య ప్రజలకు కలుస్తున్నారు. రాష్ట్రపతి పేరుతో సంతకాలు సేకరణ చేపట్టిన పత్రాలను రాష్ట్రపతి కార్యాలయంకి అందజేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వారు రిలే నిరాహార దీక్షలతో ఒకవైపు నిరసన కార్యక్రమాలు చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణ వర్గీయులు మాత్రం చంద్రబాబుపై కేసులు ఎత్తివేయాలని వినూత్న రీతిలో సంతకాల సేకరణ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది.

నిఘా నేత్రం...నిర్వహణ లోపం..!

అలంకార ప్రాయంగా సీసీ కెమెరాలు..! ఆచూకీ లభించని నేరస్తుల జాడలు..

32కు II మాత్రమే పనిచేస్తున్న కెమెరాలు

వైఎస్సార్ సర్కిల్ వద్ద పనిచేయని కెమెరాలు

తాడిపత్రి, అక్టోబరు 8 ప్రభాతవార్త:

ఃయాడికి మండలంలో గురువారం రాత్రి పెద్దపేటలో 250 లీటర్లు, రాయలచెరువులో 300 లీటర్లు, జాతీయ రహదారిపై ఉన్న విశ్రాంతి గదుల సమీ పంలో 500 లీటర్లు వంతున లారీల్లోని డీజిల్ చోరీకి గురైంది. వేములపాడు కూడలిలో గాని, యాడికి వైఎస్సార్ సర్కిల్‌లో గాని, రాయల చెరువు పెట్రోల్ బంకుల వద్ద గాని సీసీ కెమెరాలు పని చేస్తున్నట్లయితే చోరీ తీరు బయటపడేది. మండల కేంద్రంలోని చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో చోరీలను ఛేదించడం కష్టసాధ్యంగా మారింది. ఃనెల రోజుల కిందట రాయలచెరువులో ఓ బంగారు దుకాణంలో చోరీ జరిగింది. ఈ గ్రామంలోని నగరూరు కూడలి,చందన గేటు, పెట్రోలు బంకుల కూడలి లో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఇవి పని చేస్తే చోరీ జరిగిన నేపథ్యం గుట్టు రట్టయ్యేది. ఈ పంచాయతీ పరిధిలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో రామరా జుపల్లి సమీపంలోని అరటితోట లో రెండు సార్లు కేబుల్ వైర్లు చోరీకి గురైన తీరు బయటికి పొక్కలేదు. ఃయాడికి మండలంలో సీసీ కెమెరాల నిర్వహణ సరిగా లేకపోవడంతో చాలా చోట్ల అలంకార ప్రాయంగా మారాయి. నిత్యం ఏదో ఒకచోట చిన్న చిన్న చోరీ లు, ఘర్షణకు దారితీసే సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కర్నూలు, కడప జిల్లాల ప్రాంతాలు సరిహద్దుగా ఉండటం, నేరస్థులు సమీప మార్గాల ద్వారా సులువుగా తప్పించుకునే అవకాశాలు ఉండటంతో సులువుగా తప్పిం చుకుంటున్నారు. పోలీసులు చాలా చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ముఖ్య ప్రాంతాలు, రద్దీ ప్రదేశాలు, వాణిజ్య సముదాయాలు సీసీ కెమెరా లున్నా వాటి నిర్వహణ సక్రమ ంగా లే దు. దీంతో నిఘా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. గుత్తేదారుకు వీటి బాధ్య తలు అప్పగించినా మరమ్మతులకు నిధులు లేకపోవడం వల్ల కెమెరాల వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోతోంది. యాడికి పట్టణంలో 32 సీసీ కెమె రాలతో నేరాల కట్టడి సుల భతరమయ్యేలా ఏర్పాట్లు చేసినా ప్రస్తుతం 11 సీసీ కెమెరాలు కూడా పనిచేస్తున్నట్లు లేదు. జాతీయ రహదారిపై నిత్యం రద్దీ గా ఉండే రాయల చెరువులోనూ, వేములపాడు కూడలిలోనూ సీసీ కెమెరాలుంటే రోడ్డు ప్రమాద కారక వాహనాల గుర్తింపు సాధ్యమవుతు ందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిఘా నేత్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అంతర్గత రహదారులకు

అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, అక్టోబర్ 8 ప్రభాతవార్త

నగరంలో ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల అభివృద్ధికి అత్యధికప్రాధాన్యత ఇస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని లక్ష్మినగర్ నుంచి నడిమివంక వరకు జన్మభూమి రోడ్డు మీదుగా జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా రోడ్డు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని నాణ్యతతో త్వరితగతిన రోడ్డు పనులను ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 40 ఏళ్లలో ఎన్నడూ జరగని రీతిలో నగరంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల అభ్రివృద్ధికి ముఖ్యమంత్రి సహకారంతో అత్యధికప్రాధాన్తయ ఇస్తున్నామన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో నాలుగన్నరేళ్ల పాలనలో రూ.2 కోట్ల నుంచి 3 కోట్ల వరకు వెచ్చించి రహదారులు, డ్రైనేజీలు కల్వర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నగరంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు డిసెంబర్‌లోపు దాదాపుగా పూర్తి చేసే దిశగా వేగవంతంగా పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ చింతకుంట మధు, వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గాజుల ఉమాపతితోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

రామకృష్ణారెడ్డికి ఘనంగా నివాళులు

కుమారుడు, సోదరి పుష్పాంజలి దృశ్యం

రామకృష్ణారెడ్డి విగ్రహం వద్ద కుటుంబసభ్యుల నివాళి

హిందూపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి సమన్వయకర్తగా పనిచేసిన చౌళూ రు రామకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు ఆదివారం పెద్దఎత్తున ఏర్పాటు చేయగా భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. గత ఏడా ది అక్టోబర్ 8న జరిగిన దుర్ఘటనలో రామకృ ష్ణారెడ్డి మృతి చెందడం రాష్ట్రంలోనే కలకలం రేపిన విషయం తెలిసిందే. తదుపరి ఆయన ఆశయ సాధన కోసం విదేశాల్లో ఉన్న సోదరి మధుమతిరెడ్డి ఇక్కడే స్థిరపడి వైసిపిలో చురుకైన నాయకురాలిగా కొనసాగు తున్నారు. కాగా మొదటి వర్ధంతి సంద ర్భంగా రామకృష్ణారెడ్డి సమాధి ప్రాంతం, ఆయన విగ్రహానికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు.

మొదటగా రామకృష్ణారెడ్డి తల్లితో పాటు అక్క మధు మతిరెడ్డి, భార్య, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడు తూ వైసిపికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోయాయని కొని యాడా రు. పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో రాప్తాడు ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసిపి నియోజకవర్గం సమన్వ యకర్త దీపిక భర్త గుడ్డంపల్లి వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి, సీనియర్ నేత కొండూరు వేణుగో పాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మున్సి పల్‌చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, పెనుకొండ సానే ఉమారాణి, మద్దలచెరువు సుధీ ర్‌రెడ్డి, నాగలూరు బాబురెడ్డి, వేపకుంట కృష్ణారెడ్డి, లోకే ష్‌రెడ్డి, తిమ్మారెడ్డి, అనిల్, కాంగ్రెస్ సీనియర్ నేత బాలాజీ మనోహర్, మున్సిపల్‌కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, వైసిపి బి బ్లాక్ కన్వీనర్ నరేష్, తదితరులు, డిఎస్‌పి కన్జక్షన్, ఉదయ్‌కుమార్, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, రెడ్డి సంఘం నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

అందరూ సమిష్టిగా పని చేద్దాం

- జగనన్న ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి - శిక్షణా తరగతుల్లో ఎమ్మెల్యే దుద్దుకుంట

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సమావేశానికి హాజరైన వైసిపి శ్రేణులు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 8, ప్రభాతవార్త

పేదల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్య మంత్రిని చేసుకునే ందుకు అందరూ సమిష్టిగా పనిచేద్దాం అని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకు ంట శ్రీధర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో ఆదివారం ఆంధ్రప్ర దేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్ర మం లో భాగంగా ఓడీచె రువు, నల్లమాడ, అమడగూరు మండలాల వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జేసిఎస్ ఇంచార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసార ధులతో ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అక్టోబర్ 11 నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఏవిధ ంగా ముందు కు తీసుకువెళ్లాలో గృహసారధులకు సూచించారు. ప్రతి ఒక్క రూ ప్రతి ఇంటిని సందర్శించే అవకాశం వచ్చిందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని జగన్ అధికారంలోకి వచ్చినాక అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలు ఎలా చేపట్టారు ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. అంతే కాకు ండా పుట్టపర్తి నియోజకవర్గంలో గతంలో ఎవరూ చేయలేని విధంగా 716జీ, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, పుట్టపర్తి అనుసంధంగా మరో నేషనల్ హైవేలు తీసుకవచ్చి పారిశ్రామిక అభివృద్ధికి బాటుల వేస్తున్నామన్నారు. నియోజక వర్గంలో 193 చెరువులు నింపే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం లాంటి ప్రతి విషయాన్ని ప్రజ లకు క్లుప్త ంగా వివరించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీ నర్లు కోళ్ల క్రిష్ణారెడ్డి, రాజు నాయుడు, ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పి టిసి దామోదర్‌రెడ్డి, సర్పంచ్ గోవిందు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తు మ్మల షామీర్‌బాష, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు జౌళి బాబా, అగ్రి అడ్వైజర్ లక్ష్మిరెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి చంద్రమౌళి నాయుడు, నాయకులు మలక ఆశ్వర్థరెడ్డి, మల్లూరి క్రిష్ణారెడ్డి, మండల మైనార్టీ కన్వీనర్ బాబ్జాన్, ప్రభాకర నాయుడు, భైరిశెట్టి, భారతిసిమెంట్ రఫీ, చెన్నారెడ్డి, డీలర్లు రమేష్, సాదిక్, సింగనమల బాబు, నంజిరెడ్డితో పాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇమామ్, మౌజాంలకు జీతాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే

- ముస్లింల జీవితాలలోమార్పులు తీసుకొస్తా - పైలెట్ ప్రాజెక్టు కింద కదిరి నియోజకవర్గం

- రిలే నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఇమామ్, మౌజాంలకు జీతాలు ఇచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబు కోసం మేము సైతం కార్యక్రమంలోభాగంగా ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ముస్లిం సామాజికవర్గం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో...

మంచి చేసినోన్ని అన్యాయంగా అరెస్టు చేశారు

- చంద్రబాబు త్వరగా విడుదల కావాలి

శ్రీహరిపురంలో రిలేనిరాహార దీక్షలు చేపట్టిన వృద్ధులు, గ్రామస్తులు

రామగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

అందరికీ మంచి చేసినోన్ని అన్యాయంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారంటూ శ్రీహరిపురం గ్రామానికి చెందిన వృద్ధులు,మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీహరిపురం గ్రామంలో టీడీపీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర విగ్రహం వద్ద చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు దాదాపు 80 సంవత్సరాలు కలిగిన వృద్ధులతోపాటు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్యతోపాటు హాజరైన మహిళలు, నాయకులు మాట్లాడారు. ప్రతి ఒక్కరు బాబుతో నేను ప్లకార్డులు చేతపట్టి పోరాటానికి సిద్ధమయ్యారని, చంద్రబాబు బయటకు వచ్చే వరకు మాపోరాటం ఆగదన్నారు. సైకో పోవాలి, చంద్రబాబు పాలన రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తుండటం అందరిలో చైతన్యం నింపుతోందన్నారు. చంద్రన్నను అరెస్టు చేస్తే నాయకులు, కార్యకర్తలు బయటపడతారనుకున్నారని వృద్ధులు, మహిళలు కూడా బయపడే ప్రసక్తే లేదని కసిగా టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా నియోజకవర్గంలోనే ఎంతో మంది యువత లబ్ధిపొంది ఉద్యోగాలు సాధించారన్నారు. చంద్రబాబును అరెస్టు చేయించి సీఎం జగన్ తాత్కాలికంగా సంతోషించిన రానున్న రోజుల్లో బాదపడాల్సి వస్తోందని వారు హెచ్చరించారు. దీక్షలు చేస్తున్న వృద్ధులకు టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్ నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, నాయకులు జయచంద్రనాయుడు, కిష్టప్ప, మల్లెల ఆంజినేయులు, బడముద్దల వారాది, రాజ, ఈశ్వరయ్య, నారాయణస్వామి, తిరుపాలప్ప, కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

మాజీ జెడ్‌పిటిసికి నివాళులు

హిందూపురం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్‌పిటిసి తిప్పన్న ఇటీవల మృతి చెందడంపై ఆదివారం ఆ పార్టీ నాయకులు బాలాజీ మనోహర్ తదితరులు తిప్పన్న నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలాజీమనోహర్ మాట్లాడుతూ తిప్పన్న పార్టీకి మంచి సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

హిందూపురం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని డిబి కాలనీలో వెలసిన శ్రీఅష్ట లక్ష్మీ ఆలయం ఆవరణలో ఆదివారం ఆవోప మరియు సంతేబిదనూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిని అనురాధ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆయాసము, తలనొప్పి, పక్షవాతం, చర్మవ్యాధులు, తదితర వ్యాధులకు సంబంధించి 100 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

చౌళూరు రామకృష్ణారెడ్డి వర్ధంతి

చౌళూరు రామకృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో దివంగత వైసిపి సీనియర్ నాయకులు చౌళూరు రామకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతిని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. లేపాక్షి మండల ఉపాధ్యక్షులు అంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వైస్ఎంపిపి అంజన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్తగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ఆయన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్‌నిషార్, నరస, నంజిరెడ్డి, ఆదిరెడ్డి, నరసింహారెడ్డి, జగనా ్నథ్‌రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు, రహమతుల్లా, బేల్దారి అశ్వర్థప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం

అమరాపురం,అక్టోబర్ 8,ప్రభాతవార్త

చైర్మన్‌కు సన్మానం చేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్‌కు అమరాపురం మండలానికి చెందిన వైసిపి నియకులు దేవరాజు యాదవ్, మండల పరిషత్ వైస్ ఎంపిపి రంజీత్ కుమార్, దొడ్డన్న యాదవ్, రంగన్న, నంజుండప్ప తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదేవిధంగా ఆయనకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని యాదవులకు కార్పోరేషన్ తరుపున అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని విన్నవించారు.

సర్వర్‌తో సర్వం సమస్యలే..

అగళి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

సర్వర్ మొరాయించడంతో 8వ తేది అయినా ఇప్పటికీ కార్డు దారులకు రేషన్ అందక పోవడంతో కార్డు దారులు ఇబ్బందులు పడుతున్నారు. బియ్యంతోపాటు 3 కెజిల రాగులను, చెక్కెర పంపిణీ చేయాలి కానీ రోజూ ఎండిఓ వాహనం ద్వారా రేషన్ వస్తుందని కార్డు దారులు ఎదురు చూస్తున్నారు కానీ, 8వ తేది అయినా ఇంత వరకు రేషన్ ఎక్కువ కుటుంబాలకు అందక పోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులుచొరవ తీసుకుని సత్వరమే కార్డు దారులకు రేషన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్డు దారులు కోరుతున్నారు.

వైఎస్ఆర్‌సిపి నాయకులు కక్ష సాధింపు మానుకోవాలి

- వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపుదాం..
- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న తెలుగుదేశం శ్రేణులు

పెనుకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త

వైఎస ఆర్‌సిపి నాయకులు కక్షసాధింపు మానుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత హితవు పలికారు. ఆదివారం పట్టణంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వారపు సంత, కోర్టు రోడ్ శ్రీకృష్ణదేవ రాయ సర్కిల్, అంబేద్కర్ కూడళ్లలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను అందజేశారు. చంద్రబాబునాయుడుకు మద్దతుగా 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి అని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇవ్వడమే ప్రజల పాలిట శాపమైందన్నారు. యువత నైపుణ్యాలు పెంచడం కోసం చంద్రబాబు నాయుడు విజన్‌తో స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేశారన్నారు. రెండు లక్షల మంది యువతకు లైవుల శిక్షణ అందించారన్నారు. ఆ యువత ప్రముఖ కంపెనీలలో మంచి జీతాలతో ఉదో్యగాలు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన చంద్రబాబునాయుడు పాలన కొనసాగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తేదేపా పార్టీలోకి వలసల పర్వం

తెదేపా పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీలో వైకాపా పార్టీ నుంచి వలసల పర్వం మొదలైంది. అధికార వైకాపాను వీడి కోడిపల్లి గ్రామ వాసులు పలువురు ప్రతిపక్షానికి చెందిన టిడిపిలోకి చేరారు. ఆదివారం పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి సమక్షంలో కోడిపల్లి గ్రామానికి చెందిన రామాంజినేయులు, నరసింహమూర్తి, రంగదామా, మూర్తి, రామన్న, హనుమంతరాయ, రామప్ప,మంజునాథ్, పుష్ప, గోపిలతోపాటు 20 కుటుంబాలు వైకాపాకు పార్టీకి రాజీనామా చేసి టీడీపీలోకి చేరారు. పార్టీ ఫిరాయించి వచ్చిన గ్రామీణులను గుండుమల పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ్, మండల రైతు సంగం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, కోనప్ప పాళ్యం కుమార్, ఉప సర్పంచు హర్షవర్ధన్‌రెడ్డి, శేఖర్, పంచాయితీ అధ్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి, బూత్ కన్వీనర్ ప్రసాద్, శ్రీనాథ్, మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

14 నుండి శ్రీ మహేశ్వర దేవి నవరాత్రి ఉత్సవాలు

అమరాపురం,అక్టోబర్ 8,ప్రభాతవార్త

శ్రీ మహేశ్వర దేవి అమ్మవారు

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామం నందు ఈ నెల 14 నుండి 24వ తేది వరకు శ్రీ మహేశ్వర దేవి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ నిర్వహకులు జేఈ యంజారప్ప, అర్చకులు పిద్దప్ప తెలిపారు.గ్రామంలోని పెద్దలు మరియు ప్రజల సమక్షంలో ప్రతినిత్యం అమ్మవారికి అభిషేకం విశేష పూజా కార్యక్రమాలతో పాటు అన్నసంతర్పణ భజన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యుడు జేఈ యంజారప్ప తెలిపారు.అదే విధంగా 14వ తేదిన ప్రారంభం రోజు అమ్మవారికి గంగా పూజ రోహణంతోపాటు శ్రీదేవి పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభోత్సవం చేయునున్నట్లు వారు తెలిపారు.చండీ హోమం కూడా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి దేవతా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

జూనియర్ లైన్‌మెన్ ఆత్మహత్య

గుడిబండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త

విజయ్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

గుడిబండ మండల పరిధిలోని శంకరగల్లు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంకరగల్లు గ్రామానికి చెందిన రంగదామప్ప కుమారుడు విజయ్‌కుమార్ శంకరగల్లుగ్రామ సచివాలయంలో జూనియర్ అసిస్టెంట్ లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్ అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యచేసుకున్నాడని కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

టిడిపి నేతపై చర్యలు తీసుకోండి

అమరాపురం,అక్టోబర్ 8,ప్రభాతవార్త

అమరాపురం జడ్పిటిసి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన టిడిపి నేత బండారు సత్యనారాయణ పై కఠిన చర్యలు తీసుకోవాలని అమరాపురం మండల జడ్పిటిసి స్వార్క నరసింహమూర్తి డిమాండ్ చేశారు. మహిళ అని కూడా చూడకుండా అసభ్యంగా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం జమంజసం కాదన్నారు.ప్రభుత్వం దిశా చట్టాలను కఠినతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించే వ్యక్తులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టాలు తీసుకు రావాలని డిమాండ్ చేశారు.బండారుపై క్రిమినల్ కేసు నమోదు చేసి పరువు నష్టం దావా వేయాలని తెలిపారు.

ఇరిగేపల్లి ఇంటిలో చోరీ

అగళి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామానికి చెందిన సిద్దగంగప్ప ఇంటి తాళాలను పగలగొట్టి రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోని బంగారు గొలుసు, రెండు జతల రివర్స్ చైర్మన్, రెండు జతల హ్యాంగింగ్స్‌ను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని సిద్దగంగప్ప ఆవేదన వ్యక ం చేశారు. దాదాపు ఇంటిలో రెండున్నర లక్షల విలువైన బంగారు వస్తువులను చోరీ చేశారని తెలిపారు. శనివారం రాత్రి ఇరిగేపల్లి గ్రామానికి చెందిన కామరాజు పొలంలో 20 మీటర్ల కేబుల్ వైర్‌ను చోరీ చేశారని రైతు కామరాజు ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు సీకెపల్లి దీక్షలకు తరలిరండి

రామగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలంలో సోమవారం రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో జరిగే రిలే నిరాహార దీక్షలకు మనమందరం తరలి వెళ్దామని టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షులు శ్రీధర్‌నాయుడులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దీక్షకు మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు హాజరవుతారని, కావున మండలంలోని టిడిపికి చెందిన రెడ్డి సామాజిక వర్గంతోపాటు నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని వారు కోరారు.

అక్రమ అరెస్టుకు నిరసనగా జలదీక్ష చేపట్టిన తెదేపా నాయకులు

జలదీక్ష చేస్తున్న టిడిపి నాయకుల దృశ్యం

ధర్మవరం రూరల్,అక్టోబర్ 8,ప్రభాతవార్త

ఏపి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని కేసుల పేరుతో అక్రమంగా నిర్బంధించి వైసిపి దుర్మార్గానికి తెరలేపింది.ఎలాగైనా సరే ప్రత్యర్థులను అణచివేయాలనే దుర్మార్గ వైఖరితో అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే అన్ని వ్యవస్థలను కలుషితం చేసి పడేసి అదే వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ప్రత్యర్థులపై ఫాక్షన్ మార్క్ రాజకీయాలు చేస్తున్నారు. దాని ఫలితమే నేడు గత 45 ఏళ్లగా రాజకీయాల్లో ఉంటూ 15 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా,15 సంవత్సరాలు ప్రతి పక్షనాయకుడిగా ఉంటూ ఈ రాష్ట్రన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకున్ని ఇలా అక్రమంగా నిర్బంధించడం జగన్ రెడ్డి మూర్ఖత్వానికి పరాకాష్ట అందుకే నేడు ఆయన నిర్బంధంపై జల దీక్ష చేపట్టి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూల్చివేతలే తప్ప ఎక్కడా అభివృద్ధి అనే మాటే లేదని రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసి,పోలవరాన్ని అపేసి రాష్ట్రనిరి రావాల్సిన విభజన హామిలు అడగకుండా రాష్ట్ర ప్రయోజనాలు తమ స్వార్థం కోసం కేంద్రానికి తాకట్టు పేట్టి ఇష్టరీతిలో రాష్ట్రన్ని దోపిడి చేస్తున్నారు.కాబట్టి ఒక ప్రతి పక్ష నాయకుడిగా వాటన్నింటిని ఎండగడుతూ ప్రజల్లో తిరుగుతూ ప్రజా చైతన్యం కలిగిస్తున్నందుకే ఒర్వలేని తనంతో కేసుల పేరుతో అక్రమంగా నిర్బంధించాలని ఇలాంటి కుట్రలు ఎన్ని పన్నినా నిప్పుకు చెద పట్టదని అలాగే మా నాయకుడికి కూడా అవినీతి మరక అంటదనీ మీ నిర్బంధం తాత్కాలికమేనని తద్వారా మారే నాశనం అవుతున్నారని వైసిపిని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య,కత్తుల బాబ్జి,కేశిగాల్ల శ్రీనివాసులు,బొట్టు శీను,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దృష్టి లోపాలు ఉంటే వైద్య చికిత్సలు తీసుకోవాలి

- కంటి వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు

ధర్మవరం రూరల్,అక్టోబర్ 8,ప్రభాతవార్త

డాక్టర్ నరసింహులు

దృష్టి లోపాలు ఉంటే వెంటనే వైద్య చికిత్సలు చేసుకోవాలని, లేనియేడల కంటి చూపు మందగించడం, చూపును కోల్పోవడం జరుగు తుందని కంటి వైద్య నిపుణులు,రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ ఎన్ నరసింహులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా కంటి పట్ల జాగ్రత్తలు వహించాలని,వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు ఉంటాయని తెలిపారు. కంటి చూపును కంటి చూపు పట్టిక ద్వారా కూడా గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల కంటి చూపు యేక్క సమస్యలను తెలుసుకుంటే, వారి ఉజ్వల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు.

దాడిని ఖండించిన కురువ సంఘం నాయకులు

మాట్లాడుతున్న కురువ సంఘం నాయకులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

పెనుకొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కురువ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై జరిగిన హత్యాయత్నాన్ని ఒక పిరికిపంద చర్యగా భావిస్తున్నామని, ఈ సంఘటనను లోతుగా దర్యాప్తు చేసి బాధ్యులను కనుగొని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయనకు భద్రతను పెంచాలని లేని పక్షంలో జిల్లాలోని కురుబ కులస్తులు అంతా ఏకమై దీనిపై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజహంస శ్రీనివాసులు, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు నెమలివరం ఈశ్వరయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, కనకదాస కళ్యాణమండలం అధ్యక్షులు పిడుగు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కెసి నాగన్న, ట్రెజరర్ బిల్లే బాలకృష్ణ, గుడికట్ల సంఘం అధ్యక్షులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

....జీతాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే

మొదటిపేజీ తరువాయి...కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెసు్ట కావడానికి ముందు కదిరిలో పర్యటన చేసిన సందర్భంలో ముస్లిం సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బం దులను వారి కష్టాలను, ఆవేదనను ప్రస్తావించానని, సానుకూలంగా స్పందించిన చంద్రబాబు ముస్లిం సామాజిక వర్గాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీ తరుపున గ్రామాల్లో పర్యటించినప్పుడు పెద్ద ఎత్తున ఇమాం, మౌజాంలు గ్రామాల్లో నివసిస్తున్న కాజీలు కావచ్చు, చిన్న, చిన్న మసీదులు నిర్మించుకుని అక్కడ పాఠాలు చెప్పడం కావచ్చు, వారికి వచ్చే అరకొర డబ్బులతో బాడుగలు చెల్లిం చుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ఆవేదనను మా నాయకుడు చంద్రబాబు దగ్గర ప్రస్తావించానన్నారు. ఇమాం మౌజా ంలకు ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా ఇళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన మేరకు స్పందించిన చంద్రబాబు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం సామాజిక వర్గాలకు అమలు చేస్తామన్నారు. కచ్చితంగా మనస్ఫూర్తిగా కదిరి నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఇమామ్, మౌజాంలు పక్కీర్లు, బిడి కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ తీసుకొచ్చి వారి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తాన్నారు. మా బాధ్యతగా 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, తనను ఆదరించి అభిమానించారని, కచ్చితంగా ముస్లింల కుటుంబాలలో వారి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చే విధంగా పని చేస్తామన్నారు. పట్టణంలో బిడి కార్మికులకు ఉన్న భవనాన్ని తొలగించేశారని, ఇప్పటి వరకు నిర్మించలేదని నాలుగు నెలల్లో కట్టించ లేరన్నారు. ఒకవేళ ఎవరైనా ముందుకు వచ్చి కట్టించినా అది మా క్రెడిట్ అన్నారు. ఈ ప్రాంతంలో నివశిస్తున్న ముస్లిం సామాజిక వర్గం జీవితాల్లో ఎక్కడెక్కడ పేదరికం ఉంది, ఎక్కడ అవసరాలు, ఇబ్బందులు ఉన్నాయి, వీటన్నింటినీ స్టడీ చేసి పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని ముస్లిం సామాజిక వర్గానికి ఏ ఫలాలు, పథకాలు వర్తింప చేస్తే ఆ వర్గాలు అభివృద్ధి చెందుతాయో ఆ దిశగా కృషి చేస్తామన్నారు. దారిత్ర రేఖకు దిగువన ఉన్న వారందరికీ విద్య, వైద్యం అందజేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కొట్లాడి తీసుకొస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అది చేయలేనిపక్షంలో రాజకీయాల్లో సన్యాయం తీసుకుంటానన్నారు. వైకాపా ప్రభుత్వం ముస్లిం సామాజిక వర్గాన్ని అన్ని రకాలుగా మోసం చేసిందని, వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని గుర్తుచశారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు మాజీ ఎంపిపి తాటిచెర్ల మాబూసాబ్, దూమండ్ ఇర్ఫాన్, తలుపుల మండల కన్వీనర్ ముబారక్, కౌన్సిలర్ అల్ఫా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో కందికుంట, ముస్లిం సామాజిక వర్గం ప్రతినిధులు

గురువులతో పెట్టుకుంటే గుణపాఠం తప్పదు

సమావేశంలో నినాదాలు చేస్తున్న ఎస్‌టియు నాయకులు

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది గురువుల జీవితాలో ప్రభుత్వం చెలగాటమాడుతోందని, గురువులతో పెట్టుకుంటే ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఎస్‌టియు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న పేర్కొన్నారు. ఆదివారం వారు పుట్టపర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీసత్యసాయి జిల్లా ముఖ్యనాయకుల సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న,రాష్ట్ర అదనపు కార్యదర్శి సి.నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బి.ఎన్.ప్రసాద్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య జాతీయ మాజీ ఉపాధ్యక్షులు వేమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పని చేస్తున్న 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల యొక్క ఆర్థిక ప్రయోజనాలను నిలిపివేస్తూ సమయానికి మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నదని ప్రత్యేకించి రెండు లక్షల మంది ఉపాధ్యాయులు కరువు బత్యం బకాయిలు, 11పిఆర్‌సి, సంపాదిత సెలవు బిల్లు, జీవిత బీమా, ఉపాధ్యాయుల భవిష్యనిధి, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నఈ బకాయిలను వెంటనే తీర్చాలన్నారు. అదే విధంగా ఉపాధ్యాయుల యొక్క డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్‌టియు నాయకులు నగభూషణం, గోబ్రానాయక్, సుధాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచిన జగన్

చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త

ఒక్కఛాన్స అంటూ నమ్మి ఓటు వేసిన పాపానికి రాష్ట్ర ప్రజలు నట్టేట ముంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని టిడిపి నాయకులు విమర్శించారు. ఆదివారం టిడిపి కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజల చెవిలో పూలు పెట్టాడని, చంద్రబాబుకు అందుకు నిరసనగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలుపుతున్నామన్నారు. శాంతియుతంగా చేస్తున్న దీక్షలను భగ్నం చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని, అయితే అలాంటి బెదిరింపులకు బెదరమని నేతలు తెలిపారు. బాబు బయట

03ATP08_03ATP08.qxd 08-10-2023 PM 11:21 Page 1

జీతాల కోసం నెలనెలా నిరీక్షణేనా...

- ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి

నంబులపూలకుంట, అక్టోబర్ 8, ప్రభాతవార్త:
రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లు ప్రతి నెల జీతాల కోసం నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి దాపరించిందని ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. ప్రతి నెల 1వ తేది అందాల్సిన జీతం వారం రోజులు గడుస్తున్నా ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడం దారుణ మన్నారు. ప్రతినెల 1వ తేది జీతం పొందడం అనేది వేతన జీవులకు పగటికలగా మారిందని, గత వారం రోజులుగా చరవాణిలో సంక్షిప్త సందేశం ఏది వచ్చినా జీతంకు సంబంధించిందేమోనని చూసుకోవడం. ఊసూరు మనడం పరిపాటిగా మారిందన్నారు. ప్రతి నెల జీతం కోసం పదో తేది దాకా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. సకాలంలో జీతాలం దక కుటుంబ అవసరాలు తీరక తీవ్ర మానసిక వేదనలో ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. గృహ వ్యక్తిగత, విద్యా రుణాలు తీసుకున్న ఉద్యోగులు సకాలంలో జీతాలు రాకపోవడంతో బ్యాంక్‌లకు ఈయంఐలు చెల్లించలేక అదనపు వడ్డీ భారం మోయలేక సతమతం అవుతున్నారన్నారు. సకాలంలో కంతులు చెల్లించలేక సిబిల్ స్కోర్ తగ్గడంతో ఉద్యోగులకు కొత్త రుణాలు మంజూరు చేయడానికి బ్యాంక్‌లు ముఖం చాటేస్తుండడం శోచనీయ మన్నారు. ప్రభుత్వ ంలో భాగమైన ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు లోనుకా కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. గత మూడు నెలలుగా సుమారు 5000 మంది ఉపాధ్యాయులు క్యాడర్ స్ట్రెంగ్త్ పేరుతో జీతా లందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఉద్యోగు లకు జీతాలు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్ష ంలో జీతాల కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు రోడ్ల మీద వచ్చే పరిస్థితి కల్పించవదన్నారు. అదేవిధంగా పదకొం డో పిఆర్‌సి బకాయిలు, మూడు విడుతల కరువు భ త్యం, సంపాదిత సెలవులు బిల్లులు, జెడ్పిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు మరియు ఫైనల్ పేమెంట్స్ చెల్లింపులు వెంటనే చేయాలని, కెజిబివి సిబ్బందికి మినిమం టైం స్కేల్ అమలు చేసి వారికి నెలనెలా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హరిప్రసాద్‌రెడ్డి

ఇతర ప్రాంతాలకు వెళ్తే సమాచారం ఇవ్వండి

- రాత్రి వేళల్లో ముమ్మర గస్తీకి చర్యలు చేపడుతాం

- పట్టణ సిఐ నారాయణ రెడ్డి

కదిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త
పట్టణానికి చెందిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలనుకున్నప్పుడు ముం దస్తుగా మాకు సమాచా రం అందజేయా లని, పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ పత్రికా ప్రక టన విడుదల చేశారు. పట్టణంలో ఎవరైనా అను మానాస్పద వ్యక్తులు తిరుగు తుంటే ప్రశ్నించాలని, వారి వివరాలను తెలపకుండా పోలీసు లకు సమాచా రం అంద జేయాల న్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి నప్పుడు విలువైన వస్తువులు ఇంటి లో పెట్టరాదన్నారు. సోషియల్ మీడియాలో పర్యటన వివరాలు పోస్టింగ్ చేయరాదన్నారు. రాత్రి వేళల్లో ముమ్మర గస్తీకి చర్యలు చేపడుతామని ఈ సందర్భంగా ఆయ న తెలిపారు.

టౌన్ సిఐ నారాయణరెడ్డి

స్వామివారిని దర్శించుకున్న ఆలయ ఇన్స్పెక్టర్ నరసింహరాజు దంపతులు

స్వామివారి దర్శనం చేసుకుంటున్న ఆలయ ఇన్స్పెక్టర్ దంపతులు

నల్లచెరువు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:
మండల పరిధిలో ప్రసిద్ధిగాం చిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజ నేయస్వామి దేవస్థానం నందు ఆదివారం ఆలయ ఇన్స్పెక్టర్ నరసింహారాజు దంపతులు తన కుమార్తె తులసి జన్మదిన సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ ఇన్స్పెక్టర్ నరసి ంహారాజు దంప తులను ఆలయ అర్చకులు, వనం గంగిరెడ్డిలు సగౌరవంగా ఆహ్వానించి సన్మానించిన అనం తరం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తమల పాకులతో ఆకు పూజ నిర్వహి ంచి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఇన్స్పె క్టర్ మాట్లాడుతూ ఆలయంలో అభివృద్ధి పనులు పరిశీలిం చడంతో పాటు ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, స్వామివారి దర్శ నానికి వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.

చికెన్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేస్తే కఠిన చర్యలు

- నోటీసులు అందచేసి కార్యదర్శి రామలింగారెడ్డి

నోటీసులు అందచేస్తున్న కార్యదర్శి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 8, ప్రభాతవార్త : చిక్‌న్ షాపుల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయితీ కార్యదర్శి రామలిం గారెడ్డి నోటీసులు అందచేశారు. బాబాసాహెబ్‌పల్లికి వెళ్లే మార్గ ంలో కట్టమీద చికెన్ వ్యర్థాల వేయడంతో పాదచారులకు దుర్వాసన వెదజల్లుతున్న విషయంపై ఆ గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ప్రధానంగా కథనం ప్రభాతవార్తలో ప్రచురితం కావడంతో ఆయన స్పం దించారు.

గత మూడు రోజులుగా యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య కార్మికులతో చెరువుకట్ట ప్రాంతాంలో వేసిన చికెన్ వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టారు. చెరువు మరువ నుంచి ఓబుళమ్మ గుడి వరకూ శుభ్రం చేయించి ఇకపై ఈ ప్రాంతంలో చెత్త, ఇతర వ్యర్థాలను వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చికెన్ షాపుల యజ మానులకు, పందుల పెంపకం దారులకు నోటీసులు అందచేశారు. అదే విధంగా చిక్‌న్ షాపుల వద్ద కుక్కులకు ఆహారంగా చికెన్ వ్యర్థాలను వేస్తుడడంతో కుక్కుల సంతతి విపరీతంగా పెరిగిపోయి రాత్రి వేళల్లో ఒంటరిగా వస్తున్న చిన్నారులు, జనాలపై దాడి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇకనుంచి వ్య ర్థాలను రోడ్డుపై వేయకుండా గార్బేజ్ వాహనంలో వేయాలని సూచించారు.

నూతన ఎస్సైని కలిసిన నల్లచెరువు మండల సర్పంచ్‌లు

ఎస్సై లింగన్నను సన్మానిస్తున్న సర్పంచ్‌లు

నల్లచెరువు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:
నల్లచెరువు మండలానికి నూ తన ఎస్సైగా విధులు చేప ట్టిన ఎస్సై లింగన్నను ఆదివారం నల్లచెరువు మండలం సర్పం చ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకా ంక్షలు తెలిపారు. ఎస్సై లింగ న్నను కలిసిన వారిలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, ఉత్తన్న, యూసుఫ్, విష్ణువర్ధన్‌రెడ్డి, అలీ ఖాన్, రఫీ, వై.రమణారెడ్డి, కృష్ణారెడ్డి, శంకర, రమణలు ఉన్నారు.

హెచ్‌ఎల్‌సి కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

హెచ్‌ఎల్‌సి కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెద్దవడుగూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త
గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలంలోని మాము దూరు వంక నుండి పెద్దవ డుగూరు మండలంలోని హెచ్ ఎల్‌సి కాలువను ఆదివా రం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆ యన కాలువకు నీరు వచ్చే మా ర్గాన్ని పరిశీలించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్య కర్తలు వున్నారు.

కంబగిరి రామునికి ఘననివాళి

భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 8 ప్రభాతవార్త
మండలంలోని వేములపాడు గ్రామానికి చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకులు కంబగిరిరాముడు శనివారం ప్రమాదవశాత్తు మృ తి చెందారు. ఆదివారం స్వగ్రా మం వేములపాడు గ్రామం లో కంబగిరిరాముడు భౌతికదేహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు నివా ళులు అర్పించి ఆయన ఎంఆర్‌పిఎస్‌కు చేసిన సేవలను కొనియాడారు. నివా ళులు అర్పించిన వారిలో గంగరాజు, కంబగిరి రాముడు, పెద్దకంబయ్య, పెద్ద పుల్లయ్య, నరసింహులు, యాడికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు సూర్యుడు, రామాంజినేయులు, కుళ్లాయప ్ప, నారాయణస్వామి, తదితరులు వున్నారు.

నిఖా వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి

వరునితో రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త
పట్టణంలోని అబ్దుల్‌కలాం, సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో ఆది వారం జరిగిన నిఖా వేడుకలకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వరునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

వాల్మీకి విగ్రహప్రతిష్ఠ పోస్టర్ విడుదల

వాల్మీకి విగ్రహప్రతిష్ఠ వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

పుట్లూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త
మండల కేంద్రంలో ఆదివా రం మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార య్రక్రమానికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ నెల 20 వతేదీ శుక్రవారం తాడిపత్రి పట్ట ణంలోని యల్లనూరురోడ్డు సర్కిల్‌లో వాల్మీకి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని రామభక్తులు, వాల్మీకులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సజ్జలదిన్నె రాజు, బెడు దూరు రాజు, తాడిపత్రి రామాంజి, యల్లనూరు దొడ్లో హనుమంతు, వాల్మీకి నాయకులు బ్రహ్మయ్య, కుమ్మనమల నారాయణస్వామి, వెంకటేష్, ఆది నారాయణ, తక్కళ్లపల్లి ఎర్రన్న, రవి, టీచర్ ఓబులేసు, సుధాకర్, ఆది, లక్ష్మయ్య, కంబయ్య, ఓబులేసు, శివయ్య, చిన్న, శ్రీరాములు, గాండ్లపాడు నాగరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 8 ప్రభాతవార్త
మండలంలోని రాయ లచెరువు గ్రా మంలోని లీలావతి వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ని ర్వహించారు. పచ్చారు మేకలపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ నాయుడు 16వ వర్ధంతిని పురస్కరించుకుని భా ర్య లక్ష్మీదేవి, కుమారుడు శ్రీహరిలు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటు ంబ సభ్యులు ప్రణతి, అఖిల్, ఆశ్రమ నిర్వా హకురాలు పరిమి కృష్ణవేణి, వృద్ధులు పాల్గొన్నారు.

డ్రిప్ పైపుల చోరీ దొంగ అరెస్ట్

- డ్రిప్ పరికరాలు స్వాధీనం

యాడికి, అక్టోబర్ 8 ప్రభాతవార్త
మండలంలోని రాయల చెరువు గ్రామంలో డ్రిప్ పరికరా ల దొంగను అరెస్ట్ చేసి డ్రిప్ పరికరాలను స్వాధీనం చేసుకు న్నట్లు ఆదివారం ఎస్ఐ గురుప్ర సాద్‌రెడ్డి తెలిపారు. రాయల చెరువు గ్రామంలోని గుర్రం భాస్కర్ అనే వ్యక్తి యొక్క సరస్వతి పైపుల షాపు వద్ద వున్న దాదాపు 1.5 టన్నుల డ్రిప్ పైపులను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సాయంత్రం సమయంలో సిబ్బంది సహాయంతో రాయల చెరువు క్రాస్ వద్దకు వెళ్లగా అక్కడ ఒక వ్యక్తి డ్రిప్ వైర్లను పెట్టుకుని పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా అతన్ని పట్టుకుని విచారించగా అతను తనంతట తానుగా తన పేరు హరికృష్ణ తండ్రి లక్ష్మినా రాయణ రాయలచెరువు, యాడికి మండలమని తాను వ్యసనాలకు అలవాటుపడి రాయలచెరువు గ్రామంలోని గుర్రపు భాస్కర్ ఇంటి ముందు వున్న 1.5 టన్నుల డ్రిప్ వైరును ఎవరికి తెలియకుండా దొంగతనం చేసి ఆ డ్రిప్ వైరును గుత్తికి తీసుకెళ్లి అమ్మడానికి వెళుతుండగా అతన్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 1.5 టన్నుల డ్రిప్ వైరును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు స్వాధీనమైన భూములు, కంపెనీలు వాపసు చేయాలి

- మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప

ఫోటో నం. 08 బళ్లారి 02. పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప

బళ్లారి, అక్టోబర్08, ప్రభాతవార్త ; జిల్లాలో భారీ పరిశ్రమల స్థాపనకు వివిధ కంపెనీలు కుడితిని వద్ద రైతుల నుంచి స్వాధీనం చేసుకున్న వేలాది ఎకరాల భూమిని ఎటువంటి ఉపయోగం లేకుండా ఖాళీగా ఉంచారని, వెంటనే వాటిని రైతులకు అప్పగించాలని, వారికి పరిహారమైనా చెల్లించాలని బళ్లారి మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప డిమాండ్ చేశారు. బళ్లారిలో ఆదివారంనాడు ప్రభుత్వ అతిథిగృహంలో పత్రికాగోష్ఠిలో మాట్లాడారు.

దేశంలో ప్రముఖ ఉక్కు కర్మాగార సంస్థ ఆర్‌సెల్‌ఆర్ మిట్టల్, గామన్ సంస్థలతో పాటు బ్రహ్మిణీ స్టీల్ కంపెనీ, ఎన్‌ఎండీసీ తదితర సంస్థలు వేల ఎకరాలు ఉక్కు కర్మాగారాల స్థాపన కోసం భూములు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం రైతులకు పరిహారం చెల్లించి ఆయా కంపెనీలు భూములు స్వాధీనం చేసుకున్నాయని, అయితే పది సంవత్సరాలు పూర్తి అయినా ఏ ఒక్క సంస్థ సదరు స్థలాల్లో పరిశ్రమలు స్థాపించలేదని, అటు రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని దీంతో భూములిచ్చిన రైతులు కుడితిని వద్ద 200 రోజులకు పైగా పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వానికి ఈ మేరకు ఇప్పటికే తాను వినతి పత్రం అందజేసినట్లు తెలిపిన ఆయన, కేంద్ర ప్రభుత్వానికి కూడా తాను ఈ మేరకు లేఖ రాసి జిల్లా రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేసి ఘనత దక్కించుకున్నట్లు ఫీలవుతున్నారని, అయితే రిజర్వేషన్ జారీకి ముందు జన గణన (డీ లిమిటేషన్) చేయాలని, 2021లోనే డీ లిమిటేషన్ చేయాల్సి ఉన్నదని, అయితే ఇప్పటివరకు ఆ కార్యాన్ని చేపట్టకపోవడంతో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆచరణకు మరికొన్ని సంవత్సరాలు పట్టవచ్చని, మరి ఇంత ఆతురతగా మహిళా బిల్లును పార్లమెంటులో ఏ ఉద్దేశ్యంతో ప్రధాని మోదీ ప్రవేశపెట్టారో ప్రజలకు తెలపాలని ఉగ్రప్ప డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో కేపీసీసీ మీడియా ప్రతినిధి వెంకటేష్‌హెగడే, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో కరవు అధ్యయన బృందం భేటీ

- పరిహారానికై రైతుల మొర

సండూరు తాలూకాలో వర్షాలులేక ఎండిపోయిన పంటలను కేంద్ర అధికార బృందానికి చూపుతున్న రైతులు

బళ్లారి, అక్టోబర్08, ప్రభాతవార్త ; జిల్లాలో కరవు పరిస్థితి పరిశీలనకై కేంద్రం నుంచి కరవు అధ్యయన అధికారుల బృందం శనివారంనాడు భేటీ చేసింది. కేంద్ర తాగునీరు, నైర్మల్య మంత్రిత్వశాఖ అదనపు సలహాదారుడు డి.రాజశేఖర్ (ఐఏఎస్) నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కూడిన బృందం సండూరు తాలూకాలోని కొన్ని గ్రామాల్లో వ్యవసాయ భూములను సందర్శించి కరవు సమీక్ష జరిపింది. సండూరు తాలూకా సోవేనహల్లి గ్రామంలోని పంట పొలాలను పరిశీలన జరిపిన అధికారులు రైతులు వేసుకున్న వేరుశనగ పంటను పరిశీలించారు. వేరుశనగ మొక్కకు కాయలు కట్టకపోవడాన్ని రైతులు స్వయంగా అధికారులకు చూపించి తమ భూములు వర్షాభావం కారణంగా ఎలా ఎండిపోయి ఉన్నదో ప్రత్యక్షంగా చూపించారు. అనంతరం తాలూకాలోని బంద్రి గ్రామ పరిధిలో గొల్లరహట్టికి చెందిన తిమ్మప్ప అనే రైతు పొలంలో వేసుకున్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంలో వేల డబ్బు పెట్టి విత్తనాలు కొని పంటను సాగు చేశామని, వర్షాలు పడకపోవడంతో తమ పంటలు ఇలా నాశనమయ్యాయని, తమకు ఏమిటి ఆధారమని, ఎలా బతకాలని రైతు తిమ్మప్ప కేంద్ర బృందం వద్ద వాపోయారు. ఇదే సందర్భంలో బృందంలోని అధికారి ఒకరు, గత సంవత్సరం సాగుచేసిన పంట వివరాలు, ఎంత ఖర్చు చేసింది వివరాలు తెలపాలని అడగ్గా, అందుకు సమాధానం ఇచ్చిన రైతు గత సంవత్సరం పరిస్థితి బాగానే ఉన్నదని, ఆశించిన స్థాయిలో పంట అమ్ముడుపోలేదని, తక్కువ ధరకే పంట ఉత్పత్తులు కొనుగోలు జరిగాయని, అయినా సర్దుకున్నామని చెప్పారు. సరేగా ఉద్యోగఖాత్రి యోజన కింద కార్డు పొందారా? అని రైతును సదరు అధికారి అడిగి సమాచారం పొందారు. ఇదే సందర్భంలో పక్కనే ఉన్న మరొక పొలం సందర్శించిన అధికారులు సదరు రైతు వేసిన రాగుల పంటను సందర్శించి పరిశీలించారు. చూడడానికి పచ్చగా కనిపిస్తున్నా కంకిలో రాగులు కనిపించకపోవడం పట్ల కరవు భీకర పరిస్థితికి నిదర్శనంగా ఉన్నట్లు, వారి వద్దకు వచ్చిన గ్రామ రైతులు తమ గోడును వినిపించారు.

గ్రామంలో మిగతా పంటల పరిస్థితిపై రైతుల్ని అడిగి మరిన్ని వివరాలను అధికారుల బృందం సేకరించింది. అనంతరం అధికారుల బృందం తాలూకాలోని శ్రీరామశెట్టి హళ్లిని సందర్శించగా సెప్టెంబర్ 15న రైతు భంగి కాంతప్ప అప్పు చేసి బోరు తవ్వి చూడగా, సదరు బోర్‌వెల్‌లో నీరు రాని కారణంగా మనోవేదన చెంది, విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన సమాచారం తెలుసుకుని కాంతప్ప కుటుంబాన్ని అధికార బృందం పరామర్శించింది. కుటుంబానికి ధైర్యం నింపిన అధికారులు పరిహారానికి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు, మీకు అండగా ప్రభుత్వం ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులు ఎవరూ కుంగిపోకూడదని, ప్రకృతిలో అతివృష్టి, అనావృష్టి ఎదురవుతుం టాయని, మనోధైర్యంతో రైతులు తమ వ్యవసాయ వృత్తిని కొనసాగించాలని చెప్పారు. జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా కేంద్ర అధికారుల బృందం వెంట ఉండి తాలూకాలోని కరవు పరిస్థితిపై క్షుణ్ణంగా వివరాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, వ్యవసాయ, ఉద్యానవనశాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

- అందరూ సమిష్టిగా పని చేద్దాం - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, అక్టోబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో (175) ప్రభంజనం సృష్టి ద్దామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి తలారి రంగయ్య, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఆలూరు సాంబశి వారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆంధ్రప్ర దేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో గ్రామ, మండల నియోజకవర్గ స్థాయిల్లో కార్యకర్తలు, నాయకులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జగనన్న కుల, మత పార్టీల ను చూడకుండా అన్ని సంక్షేమ పతకాలు అర్హులందరికీ నేరుగా అంది స్తున్నారని, శింగనమల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. నీళ్లు అడిగి నందుకు తనమీద నాయకుల మీద అప్పట్లో టిడిపి ప్రభుత్వం కేసులు పెట్టిం దని, జగనన్న ప్రభుత్వంలో ఎవరి మీద కేసులు పెట్టలేద న్నారు. కానీ నమ్మకంతో గెలిపించిన ప్రజలకు నియోజకవర్గంలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశామ న్నారు. ఎన్నో ఏళ్లుగా నెరవేరని శింగనమల చెరువును లోకలైజేషన్ చేయించా మన్నారు. గతంలో టీడీపీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదు కాబట్టే ప్రజలకు వారిపై నమ్మకం పోయినందుకే గద్దెదిం పారన్నారు. 2014, 19 మధ్య చంద్రబాబు ఇచ్చిన 600 హామీలను నెరవేర్చలేదని, కానీ 2019 నుంచి ఈ నాలుగేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఈ హామీలు నవరత్నాలు, వివరాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సచివాలయ స్థాయిలో వైఎస్ఆర్‌సిపి జెండా ఎగురవేసి పల్లె నిద్రలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండలం నుంచి సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఏపి నాటక అకాడమి చైర్మన్ సిహెచ్ ప్రమీళ, ఎంపిపి యో గేశ్వరి, జడ్పిటిసి కంచి రెడ్డి సుధ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

రాప్తాడు నియోజకవర్గంలో ఉధృతంగా 26వ రోజు నిరసనలు

-రాప్తాడు మండల కేంద్రంలో మోకాళ్లపై బైఠాయించి నిరసన కార్యక్రమం - రామగిరి మండలం శ్రీహరిపురంలో పరిటాల రవీంద్ర విగ్రహం వద్ద వృద్ధులు నిరసన - చంద్రబాబు బయటకు వచ్చే వరకు మా పోరాటం ఆగదన్న నాయకులు

రాప్తాడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాప్తాడు నియోజకవర్గంలో దీక్షలు ఉధృతంగా సాగుతున్నాయి. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు 26వ రోజు కూడా మండలాల్లో నిరసన దీక్షలు కొనసాగాయి. రాప్తాడు మండల కేంద్రంలో దీక్షా శిభిరం వద్ద టీడీపీ నాయకులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. బాబుతోనే నేను కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులు పట్టుకొని మోకాళ్లపై బైఠాయించిన నిరసన తెలియజేశారు. సైకో పోవాలి, చంద్రబాబు పాలన రావాలంటూ పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. మరోవైపు రామగిరి మండలం కుంటిమద్ది పంచాయితీ శ్రీహ రిపురం గ్రామంలో పరిటాల రవీంద్ర విగ్రహం వద్ద వృద్ధులు, మహి ళలు, తెదేపా నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బాబుతోనే నేను అని ప్రకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమాలు కొనసాగించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. 26 రోజులుగా దీక్షలు చేస్తున్న నాయకులు కార్యకర్తలు ఎక్కడ ఆత్మ విశ్వాసం తగ్గలేదని అన్నారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన నిజాయితీగా బయటికి వస్తారని అప్పటి వరకు మా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా రాప్తాడు నియోజకవర్గంలో ఎంతో మంది యువత లబ్ది పొందారని అక్కడ శిక్షణ పొందిన వారంతా ఉద్యోఆలు కూడా సాధించిన వారు ఉన్నారన్నారు. కానీ రాష్ట్రానికి మంచి చేస్తున్న చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు. సీఎం జగన్ దీని వలన తాత్కాలికంగా సతోషపడినా, రానున్న రోజుల్లో బాధఎదుర్కొల్సి వస్తుందని టీడీపీ నాయకులు హెచ్చరించారు.

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే - నార్పల సత్యనారాయణరెడ్డి

నార్పల రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలోని గుత్తిరోడ్డులో వున్న కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి, మార్కెట్ యార్డుమాజీచైర్మన్ నార్పల సత్య నారాయణరెడ్డి, నార్పల మండల స్థాయి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నార్పల సత్య నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని టువంటి వాలంటీర్, సచివాలయం వ్యవస్థను మన రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుం దన్నారు. రాష్ట్రాన్ని అవినీతి లేని రాష్ట్రంగా ముందుకు తీసుకెళుతూ చీకటిలో వున్న ప్రజలను కాంతిలోకి తీసుకొచ్చారన్నారు. సచివాలయం కన్వీనర్లు, వాలం టీర్లు, గృహ సారథులను ఏర్పాటు చేసి సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళుతున్నారన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో తప్పకుండా తిరిగి ముఖ్య మం త్రిగా జగనన్నను గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నార్పల ఎంఎంఎంఈ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, జిల్లా వైస్‌చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సొసైటీ బ్యాంకు చైర్మన్ లోక నాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు మిద్దె కుళ్లాయప్ప, పల్లె భాస్కర్‌రెడ్డి, మన్నిల శివయ్య, జానగాని శంకర్, గరిసెలపల్లి నాగరాజు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నార్పల సత్యనారాయణరెడ్డి

హాజరైన వారు

తల్లిదండ్రులను కోల్పోయిన షేక్ సోనీకి అండగా ఉంటాం.. ఆదుకుంటాం

- ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకోవాలి - జనసేనపార్టీ మండల అధ్యక్షులు ఎం.ధనుంజయ

పామిడి, అక్టోబర్ 08 ప్రభాతవార్త

తల్లిదండ్రులను కోల్పోయి అనారోగ్యంతో సతమతమవుతున్న చిన్నారి షేక్ సోనీకి జనసేనపార్టీ అండగా ఉంటూ ఆదుకుంటుందుందని ఆపార్టీ మండల అధ్యక్షులు ఎం.ధనుంజయ పేర్కొన్నారు. నిరుపేదలను ఆదుకుంటూ సామాజికసేవకు నిదర్శనంగా నిలుస్తున్న జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యా ణ్‌ను అదర్శంగా తీసుకున్న జనసైనికులు ఆపార్టీ మండల అధ్యక్షులు ఎం.ధనుంజయ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కాలువగడ్డవీధిలో తల్లిదం డ్రులను కోల్పోయి ఆనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నారి షేక్ సోనీని కలిసి రూ.11.710 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎం.ధనుంజయ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత దేవునికి, సామాజిక సేవకు వినియోగిస్తే పుణ్యఫలం సిద్ధించి మానవజన్మకు సార్థకం ఏర్పడుతుందని తద్వార దేవుని కృప మనపై ఉంటుందన్నారు. సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న పవన్‌కళ్యాణ్ సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తుండటం అభినందనీయమని ఈక్రమంలో జనసేన పార్టీని స్థాపించి తెలుగు రాష్ట్రాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించామని ఈక్ర మంలో ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ వారి పక్షాన పోరాటం చేస్తామన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే మా లక్ష్యం అన్నారు. చిన్నారి షేక్ సోనీ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిం చిన జన సైనికులు మేమంతా నీకు అండగా ఉంటాం.. ఆదు కుంటామని భరోసా కల్పిం చటం తో ఆమె తన సంతోషాన్ని వ్యక్త పరచింది. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, జనసై నికులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి షేక్ సోనీకి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న జనసైనికులు

ప్రతిపాదనలకు పచ్చలైటు ఎప్పుడో..!

యాడికి,(తాడిపత్రి),అక్టోబరు8,ప్రభాతవార్తః యాడికి మండలంలో ప్రధాన వాణిజ్య కేంద్రంగా మారిన రాయలచెరువు నుంచి అటు యాడికి, ఇటు చందన వైపు రాకపోకలు సాగించాలంటే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. యాడికి-రాయలచెరువు, చందన-రాయలచెరువు మధ్యన ఉన్న రెండు రైల్వే గేట్లు తరచూ అంతరాయాన్ని కలిగిస్తుండటంతో విలువైన సమయం వృథా అవడమేగాక అత్యవసరాలున్న సందర్భంలో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. యాడికి -రాయలచెరువుల మధ్య మరో ప్రత్యామ్నాయ మార్గమున్నప్పటికీ దూరం పెరగడం, జనసంచారం లేని మార్గం కావడంతో ఆ మార్గం గుండా అన్ని వేళల్లో రాకపోకలు సాగించలేకపోతున్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్‌ఓబీ) గాని, రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ) గాని నిర్మించి ప్రజలకు అంతరాయం లేకుండా చూసేందుకు మార్గం సుగమమయ్యే పరిస్థితి కనిపిస్తోందని రైల్వే అధికారుల చర్యలు చెబు తు న్నాయి. ఈ రెండు గేట్ల వద్ద బ్రి డ్జి నిర్మాణాలు చేపడుతున్నా మని రెవెన్యూ, పంచాయతీ అధి కారు లకు రైల్వే అధికారులు సమా చారం ఇవ్వడం గమనార్హం. దీంతో రెవెన్యూ, పంచాయతీ అధికారులు రాయల చెరువులో ఓ గ్రామ సభ నిర్వహించి ఈ సమాచారాన్ని గ్రామస్థులకు తెలియజేయడం విశేషం. ఈ ప్రతిపాదనలకు పచ్చలైటు ఎప్పుడు వెలుగుతుందా అని వేలాది జనం ఎదురు చూస్తున్నారు.

రైల్వే గేటు అత్యవసరానికి చేటు

ఆరు నెలలు జిల్లా అంతటా ఉధృతంగా శాస్త్రీయ ప్రచారం

- జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ నిర్ణయం

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

సూడో సైన్స్ భావాలు, మూఢ నమ్మకాలు ఎక్కువ అవుతున్న నేటి తరుణంలో, శాస్త్ర ప్రచారాన్ని ఉద్యమంగా చేపట్టాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ నిర్ణయించింది. జన విజ్ఞాన జిల్లా కార్యాలయంలో జరిగిన, జిల్లా కమిటీ సమావేశం ఈ మేరకు నిర్ణయించింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కళాయాత్రలు, సదస్సులు, మ్యాజిక్ షోలు వర్క్‌షాపుల ద్వారా ఈ శాస్త్ర ప్రచార ఉద్య మాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ మూట్లాడుతూ.. జిల్లాలో శాస్త్ర ప్రచార కేంద్రాలను అభి వృద్ధి చేయాలని అన్నారు .జన విజ్ఞాన వేదికలో ఉన్న, వివిధ విభాగాలు తమ కమిటీలను ఎంపిక చేసుకుని, కార్యాకలాపాలు ప్రారం భించాలని కోరారు. ప్రజాతంత్ర పని విధానాన్ని అందరూ అర్థం చేసుకో వాలని కోరారు. ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ మా ట్లాడుతూ.. చెకుముకి సంబరాలు ద్వారా హై స్కూల్ పిల్లల్లో, సైన్స్ పట్ల ఇష్టాన్ని పెంపొం దింపచేయాలని కోరారు. జిల్లాలో సైన్స్ ప్రచారం పట్ల ఆసక్తి ఉన్న వారందరూ జెవివిలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జె వివి జిల్లా గౌరవాధ్యక్షులు భాస్కర్, కోశాది .కారి జిలాన్, కార్యదర్శి వర్గ సభ్యులు, రఘు రామయ్య (తాడిపత్రి), చిత్తప్ప (కళ్యాణదుర్గం), వీరరాజు, రామిరెడ్డి (అనంతపురం), ప్రసూన, విజయలక్ష్మి (సమత), జగదీష్(రాయదుర్గం), ఇంకా, యూత్, సోషల్ మీడియా, మ్యాజిక్, కల్చరల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక నేతలు

అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర కమిటీ పునర్వ్యవస్థీకరణ

- గౌరవాధ్యక్షులుగా ఆలూరు రామిరెడ్డి, అధ్యక్షులుగా కెవి.రమణ, ప్రధాన కార్యదర్శిగా డి.రాజా హొన్నూర్, కోశాధికారిగా కెపి కుమార్, ఉపాధ్యక్షులుగా జి.వెంకటసుబ్బయ్య, జి.నారాయణరెడ్డిలు ఎన్నిక

అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి (ఏవిఎస్ఎస్) రాష్ట్ర కమిటీలో చేర్పులు మార్పులు చేసి పునర్వ్యవస్థీకరించారు. అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్‌లో ఆదివారం అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీలో మార్పులు చేయాలన్న నిర్ణ యం మేరకు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గౌర వాధ్యక్షులుగా ఆలూరు రామిరెడ్డి, అధ్యక్షులుగా కెవి.రమణ, ఉపాధ్యక్షులుగా గాజుల వెంకట సుబ్బయ్య, జి.నారాయణరెడ్డి, ప్రధాన కా ర్యదర్శిగా డి.రాజా హొన్నూరు, సహాయ కార్యదర్శిలుగా బి.రాజేశ్వరి, కృష్ణవేణి, కోశాధికారిగా కెపి.కుమా ర్‌తోపాటు మిగతా కార్యవర్గ సభ్యులతో కలిపి మొత్ం 17 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భ ంగా నూతన కమిటీ పలు తీర్మాణాలను చేసింది. కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం కృష్ణ జలాల పున:పంపిణీ చేయాలని చేసిన తీర్మాణాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ డిమాండ్‌పై అక్టోబర్ 12వ తేది అనంతపురం మున్సిపల్ ఆఫీసు ముందు సంతకాల సేకరణ చేయాలి. కృష్ణ రివర్ రెగ్యులేటరీ బోర్డ్ (కెఆర్ఎంబి)ని కర్నూలులో ఏర్పాటు చేయాలి. దీనిపై సంతకాల సేకరణ చేపట్టి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.

మాట్లాడుతున్న అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు

దసరా నవరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రిక విడుదల

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని కొత్తూరు అమ్మవారిశాలలో దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించబోయే దసరా నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఆదివారం అమ్మవారిశాలలో సంఘం అధ్యక్షులు గోపమచ్చ నరసింహులు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వతేదీ నుండి 24వతేదీ వరకు పాత, కొత్తూరు అమ్మవారిశాలలో దసరా ఉత్సవాలకు సంబంధించి అమ్మవారికి వివిధ రకాల సేవలు, అలంకరణలు జరుగుతాయని ఆయన తెలిపారు. తమిళనాడు రాష్ట్రం సేలం ప్రాంతానికి చెందిన కళాకారులు అమ్మవారికి వివిధ రకాల అలంకరణలు చేస్తారని అలాగే బెంగుళూరు నుండి వివిధ రకాల పుష్పాలను తెప్పిస్తున్నామని ఆలయానికి అవసరమైన లైటింగ్స్ గుంటూరు కళాకారులు ఏర్పాటు చేస్తునాన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా జరిగే మహోత్సవాల్లో కులాలకు అతీతంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మురళి, టంగుటూరి నాగభూషణం, మహిళా మండలి సభ్యులు బెల్లంకొండ శోభ, యువజన సంఘం సభ్యులు సృజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దసరా నవరాత్రి ఆహ్వానపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

బళ్లారిలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం.... కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన

- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి ఎస్.సంతోష్‌లాడ్ వెల్లడి

బళ్లారి, అక్టోబర్08, ప్రభాతవార్త ; జిల్లాలో ఎన్నో రోజులుగా కార్మికుల డిమాండ్‌గా ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి స్థలం గుర్తించినట్లు, భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్ఎస్.లాడ్ తెలిపారు. ఆదివారంనాడు జిల్లాధికారి కార్యాలయం సభా భవనంలో కార్మికశాఖ అధికారుల, స్థానిక ప్రజాప్రతినిధుల సభలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల చట్టం, ప్రభుత్వపు అన్ని సౌలభ్యాలు కల్పించడం ద్వారా కార్మికుల హిత రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. బాలకార్మిక పద్ధతి నిర్మూలించడంలో ప్రతిసారి అధికారులు అలక్ష్యం వహిస్తున్నారు. ఇది కొనసాగితే సహించేదిలేదని, వివిధశాఖల, సంఘసంస్థల, మీడియా ద్వారా బాలకార్మిక నిర్మూలనకు సంబంధించి హెచ్చుగా జాగృతి కల్పించే కార్యాన్ని చేపట్టాలని చెప్పారు. బాలకార్మికుల్ని వాడుకుంటున్న హోటళ్లు, అంగళ్లు, వర్క్‌షాపులు తదితర స్థలాలను గుర్తించే కార్యాచరణ చేపట్టడం ద్వారా పిల్లలను రక్షించి వారిని తిరిగి స్కూళ్లకు పంపే పంపే కార్యం చేపట్టాలని అధికారులకు తాకీదు చేశారు. వివిధ ఫ్యాక్టరీల్లో, రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలకు నియమానుసారం చెల్లించే వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌలభ్యాల సమాచారాన్ని తప్పకుండా వారికి తెలియపరచాలని వారికి సూచించారు. ఆయా ఫ్యాక్టరీల్లో కార్మికుల చట్టం గురించి, చట్టం కింద ఉన్న నియమావళి నోటీసు బోర్డుల్లో స్పష్టంగా కనిపించేలా రాసి ఉంచాలని, ప్రతి మూడునెలలకోసారి కార్మికులకు అందించే సౌలభ్యాల గురించి స్వయంగా అధికారులు భేటీ చేసి క్షుణ్ణంగా పరిశీలన జరపాలని సూచించారు. సిరుగుప్ప తాలూకాలో 11 రైస్ మిల్లులు ఉన్నట్లు, వీటిల్లో వందలాది మంది కూలీ కార్మికులు పనిచేస్తున్నారన్న సమాచారం ఉంది. వారి ఆరోగ్య రక్షణకు సిరుగుప్ప ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం జరపాలని సిరుగుప్ప ఎమ్మెల్యే బి.ఎం.నాగరాజ్ సభలో ప్రస్తావించగా, ఇందుకు మంత్రి సంతోష్‌లాడ్ సమాధానమిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. సిరుగుప్పలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేసేవరకు కార్మికులకు చికిత్స కల్పించే డిస్పెన్సరీని ప్రారంభించే దిశలో చర్యలు తీసుకోవాలని సభలో పాల్గొన్న కార్మికశాఖ అధికారులకు సూచించారు. కార్మికుల పరిరక్షణకు, వారి ఆరోగ్య రక్షణకు, వారి కుటుంబ సభ్యుల, పిల్లల శ్రేయస్సుకు కార్మికశాఖ నుంచి ప్రభుత్వం అందించే అన్ని సౌలభ్యాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, వారి నుంచి ఎటువంటి ఫిర్యాదు తనకు రాకూడదని ఆదేశించారు. సభలో సిరుగుప్ప ఎమ్మెల్యే బి.ఎం.నాగరాజు, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.

అధికారుల సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి ఎస్.సంతోష్‌లాడ్

జిల్లాస్థాయి ఫెన్సింగ్ పోటీలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోజిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలు, ఎంపికలు ఎమ్మెస్‌కె అకాడమి ఆధ్వర్యంలో అండర్-14, 17 బాయ్స్ అండ్ గర్ల్స్ ఎంపిక జరిగాయి. ఇందులో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ సుగుణభాయ్ జిల్లా కోఆర్డినేటర్ ఎల్.నాగరాజు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు వివరాలు : అండర్-14 గర్ల్స్ ఫైల్ విభాగం అంజన్న శ్రీమనోజ్ఞ, ఎస్ నదియా తపస్సు, టీ భవ్యసాయి, బి.చరిత ఇప్పి విభాగం ఆర్.సింధు, జిదిటి శరనీ, భవ్యశ్రీ, సబర్ విభాగం జె ప్రణవి రెడ్డి, ఆర్.ఉష, జి.సుప్రియ, కె.విజయలక్ష్మి, అండర్-14 బాయ్స్ ఇప్పి విభాగం స్నేహిత్ సింహా, బి.కార్తికేయ, బిఎండి ముజంబిర్, గుణసాయి, ఫైల్ విభాగం ఎం.సుశాంత్, ఎం.సెంతన్‌సాయి, వెంకటసాయి, బి.ఈశ్వర్, సబర్ విభాగం ఎస్.సంతోష్, సి.శరత్ కుమార్, కె.యశ్వంత్‌తో విఎండి ఆజాద్, అండర్-17 గర్ల్స్ ఇప్పి విభాగం ఎం.చేతన, జి.సుస్మిత, కెవర్షిత, జి. చందన, శ్రీఫోయి ల్ విభాగం బి.సాయి గీతిక, పి. అమ్మజాన్, నాగవర్షిత, ఏ.కిరణ్మయి, సాబ్రెర్ విభా గం టి. పుష్పలత, భాను బి.ఎస్ తనుజ, బి.పావని, అండర్-17 బాయ్స్ సబ్రెర్ విభాగం చిన్మయి శ్రీవాస్తవ్, బి.వెకట్, ఆర్.రామాం జినేయులు, సాయి రిషిక్, ఫోయిల్ విభాగం పి. నవనీత్, ప్రణవ్‌కుమార్, విక్టర్ బాబు, దేవేంద్రనాయక్, ఇప్పి విభాగం ఆంజినేయ సూర్య, లోహిత్‌రెడ్డి, మోక్షిత్ శ్రీసాయి, మారుతి ఎంపిక అయ్యారు.

ఎంపికైన విద్యార్థులు

ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం వాయిదా వేయాలి

- ఎపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

పని దినాలలో తీరికలేకుండా అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో తీవ్ర మాన సిక ఒత్తిడికి గురి అవుతూ దసరా సెలవులలో ఉపాధ్యాయులు కాస్త ఊరట పొం దవచ్చు అని ఆశతో ఉన్న ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం పేరుతో దసరా సెలవులు కూడా హరించి వేయడం ప్రభుత్వానికి తగదని వెంటనే విద్యాశాఖ అధికారులు ఈ విషయాన్ని గుర్తించి అక్టోబర్ 16వ తేది నుంచి నిర్వహించనున్న రెండో విడత శక్షణ కార్యక్రమాన్ని తక్షణమే వాయిదా వేస్తూ ప్రకటన ఇవ్వాలని అనంతపురం జిల్లా ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు డి.ప్రభాకర్, జిల్లా శాఖ అధ్యక్షులు రాయల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, జిల్లా గౌరవ సలహారు బి.వెంకటేష్‌లు అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నేతలు

చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరసనగా టీడీపీ నేతల కొవ్వొత్తుల ర్యాలీ

శింగనమల, అక్టోబర్ 8 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్ర మ అరెస్టుకు నిరసనగా శింగ నమలనియోజకవర్గం మండల కేంద్రంలో నియోజకవర్గ ఇన్ చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆధ్వ ర్యంలో ఆదివారం రాత్రి 7 గం టల సమయంలో ఆ పార్టీ నా యకులు, నియోకవర్గ పరిధి లోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎ త్తున తరలి వచ్చి మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం నుంచి కొవ్వొత్తులు వెలిగించి గ్రామంలోని పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అసలు స్కామే లేని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తమ నాయకున్ని అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశ్శరు. రానున్న ఎన్నికల్లో ప్రజలు అందరూ గమనిస్తున్నారని కచ్చితంగా వైకాపాకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శాలిని, బుక్కరాయ సముద్రం హనుమంతరెడ్డ